RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 17- 9- 2026 సంపుటి : 6 సంచిక : 220 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

## కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే



2లో

- నిషేధిత జాబితాపై విపక్షాల తప్పుడు లెక్కలు
- 22ఏపై బీఆర్ఎస్ అసత్యాలు మాట్లాడుతోంది
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర విమర్శలు

## 13 రోజులు దసరా సెలవులు



2లో

అక్టోబర్ 1 నుంచి 9 వరకు సెలవులు

విద్యాశాఖ కీలక షెడ్యూల్ విడుదల

# 22ఏ భూములకు త్వరలో పరిష్కారం



- యూఎల్సీ భూములపై త్వరలో కొత్త విధానం
- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించాం
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తాం
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తాం
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు విముక్తి
- ధరణి పేరిట గత ప్రభుత్వంలో దోపిడీ జరిగింది
- రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది
- బీఆర్ఎస్ భూములను ఇష్టారాజ్యంగా బదిలీ
- కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ చేస్తాం
- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి
- ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతాం
- ఫాంహౌస్ భూములపై 30 రోజుల్లో నివేదిక
- శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, **అభ్యుదయం**

22ఏ భూముల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు.

- మిగతా 2లో

## అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి

- నవంబరు 19న రాజీవ్ యువ వికాసం ప్రారంభం
- తొలి విడతగా రూ.1 లక్ష ఆర్థికసాయం అందజేత
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- ప్రజాభవన్‌లో ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా



2లో

హైదరాబాద్, **అభ్యుదయం**

తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం తొలి విడతగా రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నవంబరు 19 నుంచి రాజీవ్ యువ వికాసం స్కీమ్

## బహిరంగ ప్రకటన పేరు మార్పిడి

(CHANGE OF NAME)

నేను, వెలమల భాస్కర్ రావు (VELAMALA BHASKAR RAO), తండ్రి: కృష్ణమూర్తి, నివాసం: ఇంటి నెం. 12-4-136/8, ప్రగతి నగర్, మూసాపేట్, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా,

తెలంగాణ - 500018.ఆధార్ రికార్డులలో నా మైనర్ కుమార్తె పేరు "యలమల ఐశ్వర్య" (YALAMALA ISWARYA - పుట్టిన తేదీ: 27-05-2011) గా నమోదై ఉన్నది. పాఠశాల/విద్యా రికార్డులకు అనుగుణంగా నా కుమార్తె పేరును "వెలమల ఐశ్వర్య" (VELAMALA AISHWARYA) గా మార్చడం జరిగింది. ఈ విషయమై కూకట్‌పల్లి తహసీల్దార్ / ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో అఫిడవిట్ సమర్పించి దరఖాస్తు చేసుకున్నాను. ఇకపై నా కుమార్తెను అన్ని అధికారిక, విద్యా మరియు చట్టపరమైన రికార్డులలో "వెలమల ఐశ్వర్య" (VELAMALA AISHWARYA) గానే గుర్తించగలరని మనవి.

2026స్థలం: హైదరాబాద్

వెలమల భాస్కర్ రావు (తండ్రి)

ఫోన్ నెం: 9985391166

## సెమీకండక్టర్ రంగానికి రెడ్ కార్పెట్..



పరిశ్రమకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాం

## తెలంగాణలో భూ భారతి పేరుతో

# భూ కుంభకోణాలు

- రిజిస్ట్రేషన్ల సమస్య బీఆర్ఎస్ పాలనలో ఉంటే నేను ముక్కునేలకు రాస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వచ్చిందని ప్రజలే చెప్తే నువ్వు రాస్తవా రేవంత్‌రెడ్డీ?
- ఏ తప్పూ చేయకుంటే సర్కార్‌కు భయమెందుకు?
- నీ బ్రదర్స్ భూ కుంభకోణాలను వెలికితీద్దాం.. రా!
- మిమ్మల్ని నిలదీస్తామనే కుట్రపూరితంగా సస్పెన్షన్
- 22ఏ నిషేధిత జాబితా పేరిట అవినీతి అక్షరసత్యం
- శాసనసభ వేదికగా సీఎం రేవంతే అంగీకరించిండు
- నాదర్‌గుల్‌లో 373 ఎకరాల భూ కుంభకోణం, రూ.10 వేల కోట్ల భూ స్కామ్‌పై మాట్లాడవేం?
- ధరణి, భూభారతి, మీ ఆస్తులు, మా ఆస్తులపై నీ సర్కార్‌లో భూ అవకతవకలపై ఎంక్వైరీకి రెడీనా?
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ సవాల్



మిగతా 2లో

హైదరాబాద్,అభ్యుదయం

రాత్రికి రాత్రే భూములను నిషేధిత జాబితాలో చేర్చిండ్రని ప్రజలే గగ్గోలు పెడుతున్నరు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ల సమస్య వస్తే నేను ముక్కునేలకు రాస్త.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సమస్య వచ్చిందని ప్రజలు చెప్తే నువ్వు రాస్తవా? రేవంత్‌రెడ్డీ? తెలంగాణలో భూ భారతి పేరుతో జరుగుతున్న భూ కుంభకోణాలు, రైతులు.. సామాన్యుల భూములతో చెలగాటమాడుతున్న 22ఏ, సీఎం సోదరుల భూ కుంభ కోణాలపై ఎలాంటి తప్పులు జరుగకపోతే రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతున్నది? ప్రభుత్వం తప్పు చేయకుంటే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావాలి.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీతో

# ఎలాంటి పొత్తు పెట్టుకోం

- ఏఐని సానుకూలంగా స్వీకరించాలి
- కాళేశ్వరం ప్రాజెక్టు, ఉచిత విద్యుత్తుతో తెలంగాణలో రికార్డు స్థాయి ధాన్యం
- 'సైరూట్ ఏరోస్పేస్'.. తెలంగాణ ఇన్నోవేషన్ విజయానికి నిదర్శనం
- స్టార్టప్ స్టేట్ తెలంగాణ'పై ఓపీ జిందాల్ గ్లోబల్ వర్సిటీలో కేటీఆర్ కీలకోపన్యాసం



హైదరాబాద్, **అభ్యుదయం** రాబోయే 2028 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు పెట్టుకోబోమని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. హర్యానాలోని సోనిపట్‌లో ప్రఖ్యాత ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో బుధవారం 'ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఏ స్టార్టప్ స్టేట్' అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ.. 'బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదు' అని స్పష్టమైన

మిగతా 2లో

## సిఎం, టీపీసీసీ మధ్య అత్యుత్తమ సమన్వయం

ఆ ఇద్దరూ మళ్లీ పార్టీని అధికారంలోకి తెస్తారు

శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



2లో

## 13 రోజులు దసరా సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 తెలంగాణలో దసరా సెలవులపై విద్యాశాఖ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవుల తేదీలను కూడా తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించనుండగా.. ఆ తర్వాత అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అంటే ఈసారి దసరా పండగకు వరుసగా 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి.తెలంగాణలోని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా తరగతుల వారీగా వేర్వేరు సమయాలను విద్యాశాఖ కేటాయించింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. 6, 8వ తరగతుల విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.. 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.పరీక్షల అనంతరం అక్టోబర్ 10వ తేదీ నుంచి సెలవులు ప్రారంభం కానున్నందున విద్యార్థులు తమ పాఠశాలల్లో అందించే పూర్తి టైమ్‌టేబుల్‌ను పరిశీలించి పరీక్షలకు సిద్ధం కావాల్సి ఉంటుంది. అక్టోబర్ 23వ తేదీ నుంచి పాఠశాలలు సాధారణంగా పునఃప్రారంభం కానున్నాయి. దీంతో తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ షెడ్యూల్ కీలకంగా మారింది.

## కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే

హైదరాబాద్, సెప్టెంబర్ 16 తెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్ఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆర్ఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

## సిఎం, టీపీసీసీ మధ్య అత్యుత్తమ సమన్వయం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

## అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి

ప్రారంభించేలా అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, గురుకులాల పనితీరు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక వసతులు, స్టడీ సర్కిళ్ల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను నేరుగా గవర్నమెంట్ ఆఫీసుల్లోనే స్వీకరించాలని, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురుకుల స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే గత పదేళ్లలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్, ఇతర సంక్షేమ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే అవకాశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం అనేది తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో తీసుకొచ్చిన ఒక సంక్షేమ పథకం. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన యువత సొంతంగా వ్యాపారం లేదా స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం గరిష్టంగా రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు పెట్టుకోం

ప్రకటన చేశారు. డీలిమిటేషన్‌పై అడిగిన మరో ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం ప్రాతినిధ్యం ఉందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను దామాషా ప్రకారం పెంచితేనే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యానికి అన్యాయం జరుగదని పేర్కొన్నారు. ఆ దామాషా ప్రకారం సీట్ల పెంపు జరిగితే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడానికి బీఆర్ఎస్‌కు ఎలాంటి అభ్యంతరం ఉండదని తెలిపారు. అంతకుముందు తెలంగాణ ఆవిర్భావం నుంచి సాధించిన ప్రగతి, పాలనా సంస్కరణలు, వినూత్న ఆలోచనల అమలుపై ఆయన విస్తృతతంగా వివరించారు.

### ఏఐని స్వీకరించి ముందుకు సాగాల్సిందే

కృత్రిమ మేధస్సు (ఎఐ), సాంకేతిక మార్పులపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. గతంలో కంప్యూటర్లు, ఇంటర్నెట్ వచ్చినప్పుడు కూడా వ్యతిరేకత వచ్చిందని, ఇప్పుడు ఏఐ విషయంలోనూ అదే జరుగుతున్నదని అన్నారు. సాంకేతిక మార్పులను అడ్డుకోలేమని, ఏఐని సానుకూలంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు.

### తెలంగాణ ఒక స్టార్టప్ స్టేట్

తెలంగాణ రాష్ట్రాన్ని ఒక స్టార్టప్ స్టేట్‌గా అభివర్ణించిన కేటీఆర్, అభివృద్ధి ప్రస్థానాన్ని 'నిర్దిష్టత (సర్టైనిటీ), అవకాశాలు (పాజిబులిటీ)' అనే రెండు సిద్ధాంతాల ద్వారా వివరించారు. తెలంగాణలో స్టార్టప్ సంస్కృతిని బలోపేతం చేసేందుకు చేపట్టిన టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, టాస్ వంటి సంస్థల పనితీరును కేటీఆర్ ప్రస్తావించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, ప్రోటోటైపింగ్, హార్డ్‌వేర్ నమూనాలు రూపొందించడం, యువతకు ఉద్యోగ నైపుణ్యాలు కల్పించడంలో ఇవి విప్లవాత్మక మార్పులు తెచ్చాయని చెప్పారు. సాధారణ ఇంక్యుబేషన్ దశ నుంచి స్వదేశీ రాకెట్లను ప్రయోగించే స్థాయికి ఎదిగిన 'స్కైరూట్ ఏరోస్పేస్' తెలంగాణ ఇన్నోవేషన్ వ్యవస్థ విజయానికి తిరుగులేని నిదర్శనమని గుర్తుచేశారు.

### సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు

తెలంగాణ సాధించిన ప్రగతిలో సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్తు రంగాలు కీలకపాత్ర పోషించాయని కేటీఆర్ వివరించారు. చారిత్రకంగా దశాబ్దాలపాటు కరువుతో అల్లాడిన తెలంగాణ ప్రాంతానికి గోదావరి జలాలను తరలించే సవాలుకు కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ పరిష్కారంగా నిలిచిందని వివరించారు. 201415లో తెలంగాణలో వరి ధాన్యం ఉత్పత్తి కేవలం 44.4 లక్షల టన్నులు మాత్రమే ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్తు వంటి చర్యల వల్ల 2023 24 నాటికి రికార్డు స్థాయిలో 168.8 లక్షల టన్నులకు పెరిగిందని తెలిపారు.

### పరిమితులను అధిగమించండి

పరిమితులను, ఆటంకాలను సమస్యలుగా భావించి ఆగిపోవద్దని, వాటిని అవకాశాలుగా మలచుకోవాలని కేటీఆర్ విద్యార్థులకు సూచించారు. నిరంతరం నేర్చుకోవడం, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, వాటిని ఆచరణలో పెట్టడంపైనే దృష్టి సారించాలని యువతకు ఉద్బోధించారు. తెలంగాణ అభివృద్ధి కథను దేశ యువతకు తెలియజేసే అవకాశం కల్పించినందుకు ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు, మేధావులతో ఆలోచనలు పంచుకోవడానికి వేదిక కల్పించిన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సీ రాజ్‌కుమార్‌కు, యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రసంగం అనంతరం జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో విద్యార్థులు విధాన రూపకల్పన, రాజకీయాలు, అభివృద్ధి చెందుతున్న సరికొత్త టెక్నాలజీలపై వేసిన ప్రశ్నలకు ఆయన విశ్లేషణాత్మకంగా సమాధానాలు ఇచ్చారు.

## సెమీకండక్టర్ రంగానికి రెడ్ కార్పెట్..

హైదరాబాద్, భవిష్యత్తు ప్రపంచ సాంకేతిక రంగాన్ని, కృత్రిమ మేధస్సు విప్లవాన్ని శాసించబోతున్న సెమీకండక్టర్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా, తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం ప్రకటించింది. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శాశ్వత కార్యదర్శి (ఇంధన, వాణిజ్య విభాగం) అగస్టిన్ లీ నేతృత్వంలోని బృందం భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపింది. రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ పరిశ్రమలకు పూర్తి స్థాయిలో అనుమతులు, సబ్సిడీలు, సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను కేవలం పర్యాటక రంగంలోనే కాకుండా అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. నెట్-జీరో కార్బన్ విధానంతో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ, తొలిదశ మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నైట్ ఎకానమీ ప్రణాళికలను సింగపూర్ బృందానికి వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయని ముఖ్యమంత్రి వెల్లడించారు

## 22ఏ భూములకు త్వరలో పరిష్కారం

వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. ప్రాజెక్టుల్లో అవినీతి తర్వాత కేసీఆర్ కన్ను భూములపై పడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. భూ దోపిడీ గురించి చేసిన ఆలోచనల నుంచే ధరణి అనే పురుగు పుట్టిందని, అదే భూతమై సమాజాన్ని పట్టి పీడిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కోట్ల ఎకరాల భూములకు సంబంధించిన డేటా మాఫియా చేతిలో బీఆర్ఎస్ నాయకులు పెట్టారని ఆరోపించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ధరణిపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్, సోమేశ్ కుమార్ తమ మెదడు రంగరించి ధరణి తయారు చేశామని గొప్పలు చెప్పారని, ఆయన చెప్పింది పచ్చి అబద్ధమని సీఎం మండిపడ్డారు.ధరణి పోర్టల్ ద్వారా బీఆర్ఎస్ నేతలు భూములను ఇష్టానుసారం బదిలీ చేసుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తప్పు చేసిన వారు సభకు రాకుండా తప్పించుకుందామనే చూస్తారని సీఎం ఎద్దేవా చేశారు. పట్టుకుని రమ్మని ఆదేశాలిస్తే తప్ప కేసీఆర్ సభకు వచ్చేటట్టు లేరని అన్నారు. రెవెన్యూ సమాచారం కేంద్ర సంస్థ ఎన్ఐసీకి ఇవ్వకుండా ప్రైవేటుకు ఎందుకు ఇచ్చారు? అని ఆయన ప్రశ్నించారు. రూ. 110 కోట్ల విలువైన కాంట్రాక్టు రూ.1400 కోట్ల వాల్యూకు ఎలా వచ్చిందన్న సీఎం, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. 1982లో వచ్చిన భూకబ్జా నిరోధక చట్టాన్ని తెలంగాణ ఏర్పాటు కాగానే కేసీఆర్ రద్దు చేశారని గుర్తుచేశారు. ఆ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో కేసీఆర్ చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే సభ నుంచి పారిపోయారని విమర్శించారు. 2021 నాటికి 21 లక్షల 93వేల 50 ఎకరాలను పార్టు బి కింద నిషేధిత జాబితాలో పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2023 నాటికి ధరణితో తెలంగాణ సమాజానికి కేసీఆర్ గుండు కొట్టారని విమర్శించారు. ధరణిని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు విచ్చలవిడిగా సంపాదించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు, దళారీలు వేర్వేరు కాదని ఇద్దరూ ఒకటేనని రేవంత్ రెడ్డి అన్నారు. కండువా వేస్తే బీఆర్ఎస్ నేత, కండువా తీస్తే దళారీ అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చాక భూముల సమస్య పరిష్కారం కోసం తలలు బద్దలు కొట్టుకున్నామన్నారు.తెలంగాణకు చెందిన 2.5కోట్ల ఎకరాల భూమి డేటా మాఫియా చేతికి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు చెందిన భూముల సంపూర్ణ సమాచారాన్ని మాఫియా చేతికి ఇచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సభలో ఉన్నప్పుడే 22ఏ బండారం బయటపెట్టాలని భావించానని తెలిపారు. ఆ విషయం తెలిసి కావాలనే బీఆర్ఎస్ సభ్యులు సస్పెండ్ అయ్యేలా వ్యవహరించారన్నారు. బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి పారిపోయారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ధరణి 2010లో ఒడిశాలో మొదలైందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో కాగ్? ధరణిపై తీవ్రంగా ఆక్షేపించిందన్నారు. 2018లో ధరణి కాంట్రాక్టును ఐఎల్?ఎఫ్?ఎస్? దక్కించుకుందని వివరించారు. ఐఎల్?ఎఫ్ఎస్?, ధరణిని టెరాసిస్ అనే కంపెనీకి అమ్ముకుందని విమర్శించారు. టెరాసిస్ కంపెనీలో శ్రీధరరాజుకు వాటా ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.
మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.

## తెలంగాణలో భూ భారతి పేరుతో భూ కుంభకోణాలు,

హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణలో భూ భారతి పేరుతో జరుగుతున్న భూ కుంభకోణాలు, అప్పనంగా ఇస్తున్న భూములు, రైతుల, సామాన్యుల భూములతో చెలగాటమాడుతున్న 22ఏతోపాటు ముఖ్యమంత్రి సోదరుల భూ కుంభకోణాలపై ఎలాంటి తప్పులు జరుగకపోతే రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతున్నదని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ తప్పూ చేయకపోతే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావాలని సవాల్ విసిరారు. బుధవారం ఆయన తెలంగాణభవన్‌లో ముఖ్యమంత్రి, ఆయన సోదరులు చేస్తున్న భూ కుంభకోణాలపై మీడియాతో మాట్లాడారు. 'నీ తమ్ముడు లక్ష రూపాయల మూలధనంతో పెట్టిన కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమిని కేటాయించిన విషయం బయటపెట్టిందే బీఆర్ఎస్. దాని మీద ప్రభుత్వ



గొంతు ఎందుకు మూగబోయింది?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.'డైమండ్‌హిల్స్, గచ్చిబౌలి కుంభకోణం, రాందాస్‌పల్లి కుంభకోణం, కారామెట్‌లో సురేశ్‌బాబుకు సంబంధించిన భూ కుంభకోణం.. విఠలారాధా గచ్చిబౌలి కుంభకోణం, రాఘవ-ఫీనిక్స్ మధ్య జరిగిన అక్రమ కుంభకోణాల మీద ఎందుకు మాట్లాడరు? ఎందుకు వాటికి సమాధానం ఇవ్వరు? ఒకవేళ మీరు తప్పు చేయకపోతే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావచ్చు కదా? ఎందుకు రావడం లేదు?' అని హరీశ్‌రావు నిలదీశారు.

ధరణితో నిమిషాల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్..

ధరణిలో 2020 అక్టోబర్ నుంచి జనవరి 2023 వరకు 23,20,233 ట్రాన్సాక్షన్స్ అయ్యాయని హరీశ్‌రావు చెప్పారు. 17,30,909 రిజిస్ట్రేషన్లు జరిగితే, వాటిల్లో 16,59,866 పరిష్కారమయ్యాయని చెప్పారు. ఆ సమస్య పరిషరించడానికి తీసుకున్న సగటు సమయం 47 నిమిషాలేనని తేల్చారు. '47 నిమిషాల్లో రిజిస్ట్రేషన్, సక్సెషన్ జరిగింది.అందుకు తీసుకున్న సగటు సమయం 26 నిమిషాలు. 24,22,874 పార్టీషన్ డీడ్స్ జరిగితే సగటు సమయం 31 నిమిషాలు. పెండింగ్ మ్యుటేషన్లలో 1,79,216 మ్యుటేషన్లకు తీసుకున్న సమయం 32 నిమిషాలు. 95,676 నాలా కన్వర్షన్లకు తీసుకున్న సమయం 28 నిమిషాలు' అని హరీశ్‌రావు వివరించారు.

# ఈనెల 17వ తేదీ నుండి 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం



ఏలూరు, సెప్టెంబర్, 16 : ఏలూరు జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ కు చెప్పారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహణపై బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. . ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నెల రోజులపాటు ఒక సామజిక ఉద్యమంగా నిర్వహించాలన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలందరూ బాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనానికి తడి, పొడి చెత్తలను వేరుచేసి అందించేలా అవగాహన కలిగించాల న్నారు. అపారిశుద్ద్యం కారణంగా వ్యాధుల వ్యాప్తి, అనా రోగ్య పరిస్థితులపై ప్రజలను తెలియజే యాలన్నారు. ఏలూరు జిల్లా నుండిపాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఏలూరు జిల్లాలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను మంత్రికి తెలియజేసారు. జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం ప్రతీ గ్రామం, పురపాలక సంఘాలలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు ప్రభృతులు పాల్గొన్నారు.

# వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రత్యేక పూజలు

### సిబ్బందితో సహపంక్తి భోజనాలు





ఏలూరు, సెప్టెంబర్ 16 వినాయక చవితి సందర్భంగా ఏలూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ, ఎస్ఐలు సుధాకర్, నాగబాబు, ఏలూరు రూరల్ ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్వయంగా సిబ్బందికి భోజనాలు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీంతో పోలీస్ సిబ్బంది మధ్య సోదరభావం, ఐక్యత మరింత బలపడింది. పండుగ వేళ అధికారులతో కలిసి ఆత్మీయంగా భోజనం చేయడం ఆనందంగా ఉందని సిబ్బంది పేర్కొన్నారు.

# ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు
- తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత విమర్శ



హైదరాబాద్, సెప్టెంబర్ 16 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి,
సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

# పిటిషన్లకు విచారణార్హత లేదు

### వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టు వెల్లడి




అమరావతి, సెప్టెంబర్ 16 మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. కేసులో ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్ రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు డిశ్చార్జ్ పిటిషన్లను సమగ్రంగా విచారించిన కోర్టు, వాటికి ఎలాంటి విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సాంకేతిక ఆధారాలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... నిందితులపై ఉన్న అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టం చేసింది.

# ఓటుకు నోటు కేసులో దర్యాప్తు వేగవంతం

### రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంలో విచారణ



హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది. తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు. గతంలో ఈ కేసును సమగ్రంగా విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుత నూతన త్రిసభ్య ధర్మాసనం విచారణను మొదటి నుంచి చేపట్టింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న ధర్మాసనం, తదుపరి తుది విచారణ తేదీని త్వరలోనే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఖరారు చేయనున్నట్లు వెల్లడించింది.

# జీరం ఘాటీ నరమేధం కేసులో మరణశిక్ష

### 10 మంది మావోయిస్టులకు శిక్ష విధిస్తూ చారిత్రక తీర్పు

బస్తర్, సెప్టెంబర్ 16 ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జీరం ఘాటీ వద్ద 2013లో కాంగ్రెస్ 'పరివర్తన్ యాత్ర' కాన్వాయ్‌పై దాడి చేసిన మావోయిస్టులు 29 మందిని అతి దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. తాజాగా, ఈ దాడి కేసులో జగదల్‌పూర్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన మొత్తం 10 మంది మావోయిస్టులకు మరణశిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2013లో జీరం ఘాటీ అటవీ ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా మావోయిస్టులు జరిపిన ఆకస్మిక దాడిలో ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అగ్రనాయకత్వం తుడుచుపెట్టుకుపోయింది. ఈ దారుణ నరమేధంలో కేంద్ర మాజీ మంత్రి విద్యాచరణ్ శుక్లా, నాటి పీసీసీ అధ్యక్షుడు నంద్ కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్ పటేల్, 'సల్వా జుడుం' వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మా సహా మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. దోషులపై భారత శిక్షా స్మృతిలోని హత్య, కుట్ర సెక్షన్లతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఎన్ఐఏ కోర్టు ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది. భారత రాజకీయ మరియు భద్రతా చరిత్రలో చోటుచేసుకున్న అతిపెద్ద తీవ్రవాద దాడుల్లో ఒకటైన ఈ కేసులో 13 ఏళ్ల తర్వాత బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తిరుమలలో ఉచిత ఈవీ బస్సుల సేవలు ప్రారంభం

అమరావతి, సెప్టెంబర్ 16 తిరుమల క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తులకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను అందించేందుకు సిద్ధం చేసిన ఉచిత ఈవీ బస్సుల సేవలు బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉచిత ఎలక్ట్రిక్ బస్సులను తిరుమలలో ఘనంగా ప్రారంభించారు. పర్యావరణహిత రవాణా కోసం రిలయన్స్ సంస్థ 25 ఎలక్ట్రిక్ బస్సులను అందించగా, బయోటెక్ సంస్థ 7 బస్సులను టీటీడీకి ఉచితంగా అందజేసింది. బస్సులతో పాటుగా 'జియో–బీపీ' సహకారంతో ప్రత్యేక ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసింది. గత జూన్ నెలలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, తిరుమల కొండపై కాలుష్యాన్ని తగ్గించేందుకు టీటీడీకి రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా 25 ఈవీ బస్సులను విరాళంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు బస్సులు కొండపైకి చేరుకుని నేడు భక్తుల సేవలకు అందుబాటులోకి వచ్చాయి. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు మాడ వీధులు, కాటేజీలు మరియు దర్శన క్యూలైన్ల వద్దకు ఉచితంగా చేరుకోవడానికి ఈ బస్సులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

# రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలి

### -రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి

ఏలూరు, సెప్టెంబర్, 16 ఏలూరు జిల్లాలో సెప్టెంబర్ నెలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ లక్ష్యానికి గాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి కి చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, రెవిన్యూ సమస్యలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబర్ నెలకు గాను పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని, 22ఏ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో జిల్లాలోని 32 గ్రామాలలో 13 వేల 154 పట్టాదార్ పాస్ పుస్తకాలకుగాను, 13 వేల 124 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఏలూరు జిల్లాలో జూన్ 15వ తేదీ నుండి సెప్టెంబర్ , 15 వ తేదీ వరకు 22ఏ భూ సమస్యలపై 446 దరఖాస్తులు అందగా వాటిలో 210 దరఖాస్తులు పరిష్కరించామని, నిబంధనల మేరకు లేని 193 దరఖాస్తులను కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. పెండింగ్ లో ఉన్న 63 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# మరువలేని నేత ఆళ్ళ నాని



ఏలూరు, సెప్టెంబర్ 16: అన్నివర్గాల ప్రజల పట్ల స్నేహభావం, గౌరవభావంతో మెలిగిన నాయకులు మాజీ మంత్రి ఆళ్ళ నాని ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని పలువురు నివాళులు అర్పించారు. మంగళవారం విశాఖపట్నంలో గుండెపోటుతో మరణించిన నాని పార్థీవదేహాన్ని ఏలూరుకు తీసుకొచ్చారు. పలువురు ప్రముఖులతోపాటు వివిధ వర్గాలకు చెందిన నేతలు ఆయన బౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నాని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానిభతిని తెలియజేసారు.

# షరతులు లేకుండా గీత వృత్తి పింఛన్ మంజూరు చేయాలి

**ఎమ్మెల్యేల పింఛన్లకు లేని నిబంధనలు సామాజిక పింఛన్లకు ఎందుకు?**

**దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికుడికి పింఛన్ ఇవ్వాలి**

**కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన రవి గౌడ్**

ములుగు, సెప్టెంబర్ 16

కల్లుగీత వృత్తి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికుడికి ఎలాంటి షరతులు లేకుండా పింఛన్ మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బుర్ర జనార్దన్ గౌడ్ అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి గౌడ్ మాట్లాడుతూ.. చిన్నచిన్న కారణాలను చూపుతూ అర్హులైన వారి పింఛన్ దరఖాస్తులను తిరస్కరించడం సరికాదన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేలకు పింఛన్ విషయంలో వర్తించని అనేక నిబంధనలు సామాజిక భద్రత పింఛన్ల విషయంలో ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గీత కార్మికులతో పాటు వివిధ సామాజిక పింఛన్లకు అర్హులై దరఖాస్తు చేసుకున్న వారందరికీ అనవసరమైన షరతులు విధించకుండా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. పింఛన్ అనేది సామాజిక భద్రతలో భాగమని, దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ విధించకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని రవి గౌడ్ కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి రమేష్ గౌడ్, మునిగాల సురేష్ గౌడ్, కునూర్ సాగర్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, శోభన్ గౌడ్, మంద రాజు గౌడ్, రత్నాకర్ గౌడ్, పైడిమల్ల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనుల అత్యంత ముఖ్యమైన పండుగ పెద్దల పండగ ( కొత్తల పండుగ )



గోవిందరావుపేట, సెప్టెంబర్ 16 రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ పెద్దల పండగ ( కొత్తల పండగ ) అని గిరిజనుల వాడుక భాష, ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చే ఉత్తరకార్తిలో వేదాదానిక అనే తారతమ్యం లేకుండా పెద్దల పండుగను జరుపుకునే ఆచారం, పెద్దల పండుగ రోజున ఇల్లు శుభ్రం చేసుకుని ముగ్గులతో అలంకరించి భక్తిశ్రద్ధలతో బుధవారం రోజు సాయంత్రం వారి వారి ఇండ్ల పేర్లను బట్టి ఒక్కొక్క ఇంటి పేరును బట్టి వడ్డెఅనడం జరుగుతుంది, ఈ పండుగ తనతో మొత్తం వడ్డే కొత్తల పండుగ సంబంధించిన ప్రాణదాన్యాలను ఒక దగ్గర చేర్చి సాయంత్రం వేళలో వారి వారి ప్రధాన ద్వారం కడపకు భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్న అనంతరం గడపకు వడ్డే పెద్దల కోడిని కొట్టడం జరుగుతుంది, ఈ రోజున వారు పండించిన ధాన్యమైన వరి కంకులు, మొక్కజొన్న పొట్టలు తదితర కొత్తగా వచ్చిన పెద్దల పండుగ తర్వాత గిరిజనులు ఆరాధించడం తరతరాల నుండి వారి ఆచారాలను కొనసాగిస్తున్నారు,

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు

**- ఈ నెల 22న జిల్లా స్థాయి పోటీలు**

**- 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం**

భూపాలపల్లి,సెప్టెంబర్ 16 ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యాటక ప్రాధాన్యతతో పాటు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక విశిష్టతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే పోటీల నిర్వహణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనలతో తనను జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు ఆమె తెలిపారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా పర్యాటక అధికారి, డీపీఆర్వో, డీఈఓ, ఇంటర్మీడియట్, డీపీఓ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, జిల్లా సైన్స్ అధికారి సభ్యులుగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఇప్పటికే ఈ నెల 15న మండల స్థాయి పోటీలు నిర్వహించామని, ఈ నెల 22న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, నాటిక, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపిస్తామని తెలిపారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కోరారు. నోడల్ అధికారి పర్యవేక్షణలో సంబంధిత కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

# లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి చర్యలు వేగవంతం చేయాలి

**ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పునరావాస ప్రయోజనాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**





ములుగు సెప్టెంబర్ 16

లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పునరావాస ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు, ఉపాధి అవకాశాలు తదితర పునరావాస ప్రయోజనాలు కల్పించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలపై నిర్ణయాలు తీసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి పునరావాస ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. దరఖాస్తులు, ధ్రువపత్రాల ను క్షుణ్ణంగా పరిశీలించి పునరావాస ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీ, ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా అధికారులు రామ్మోహన్, రవీందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థుల ప్రవేశాలు 50 శాతం పెరగడంపై రాహుల్‌శర్మ హర్షం**





భూపాలపల్లి, సెప్టెంబర్ 26 )భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రీ-ప్రైమరీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను పరిశీలించారు.

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో వాహనాలు ఏర్పాటు చేసుకుని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో విద్యార్థుల ప్రవేశాలు దాదాపు 50 శాతం పెరగడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యం

పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ వసతులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థుల లక్ష్యాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్

పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ ఆకాంక్షలను కలెక్టర్‌తో పంచుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు.

చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్య

ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న అభ్యాసన పద్ధతులు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ మరుగుదొడ్లను కూడా పరిశీలించారు.

మొక్క నాటిన కలెక్టర్

పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పాఠశాలకు కిచెన్ షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ లలిత, సర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ టెండర్లను 15 రోజుల్లో పూర్తి చేయాలి

**అధికారులకు సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి ఆదేశం**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కమిషనర్ వెంకన్న**





హనుమకొండ, సెప్టెంబర్ 16

గ్రేటర్ వరంగల్ మహానగరంలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి 15 రోజుల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి గ్రేటర్ వరంగల్ మహానగరంలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్, టెండర్ ప్రక్రియ, పనులు చేపట్టే విధానం తదితర అంశాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కమిషనర్ టి. వెంకన్నతో పాటు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూపొందించిన డీపీఆర్‌కు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా క్రోడీకరించాలని సూచించారు. అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి 15 రోజుల్లోగా టెండర్ ప్రక్రియను ముగించి, పనులు వేగంగా ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి టెండర్ల ఆహ్వానానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేస్తామని, ప్రాజెక్టు అమలులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సీడీఎంఏకు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, సీపీఓ రవీంద్ర రాడేకర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభ్యుదయం





## వైభవ్ తో పోటీ బయటి ప్రపంచానికి మాత్రమే

అఫ్గానిస్తాన్‌తో జరిగిన రెండో టీ20 పోరులో 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమ్ ఇండియా ఏ దశలోనూ ఒత్తిడికి లోనుకాకుండా, ఆడుతూ పాడుతూ టార్గెట్ చేజ్ చేసింది. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ తొలి వికెట్‌కు 88 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించారు. కేవలం 22 బంతుల్లోనే 57 పరుగులు సాధించి సంజూ ఫామ్‌లోకి రావడంతో భారత్ 14.5 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో 15 ఏళ్ల వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీతో పోటీ గురించి వస్తున్న ఊహాగానాలకు సంజూ తనదైన శైలిలో స్పందించాడు. ఫామ్ అనేది తాత్కాలికం, క్లాస్ ఎప్పటికీ శాశ్వతం అని మరోసారి నిరూపించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఓపెనింగ్ స్థానం కోసం నెలకొన్న తీవ్ర పోటీపై అడిగిన ప్రశ్నకు సంజూ దీటుగా అన్సరిచ్చాడు. ఓపెనింగ్ బెర్త్‌ల వివాదంపై సంజూ శాంసన్ స్పందిస్తూ, "బయటి ప్రపంచానికి మాత్రమే వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ నాకు పోటీదారులుగా కనిపిస్తారు. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఒకే జట్టుగా దేశం కోసం ఆడుతున్నాం. మాకు జట్టు విజయం మాత్రమే ముఖ్యం, ఆ తర్వాతే వ్యక్తిగత ప్రదర్శనలు వస్తాయి. అతడికి అవకాశం ఇచ్చారు, నాకు ఎందుకు రాలేదు అని బాధపడుతూ నెగెటివ్ ఆలోచనలతో కూర్చోవడం మా జట్టు సంస్కృతిలో లేదు. అలాంటి మనస్తత్వాలు ఇక్కడ పనికిరావు" అని పేర్కొన్నాడు. సోషల్ మీడియాలో మాజీ క్రికెటర్లు చేసే వ్యాఖ్యల గురించి సంజూ శాంసన్ మాట్లాడుతూ, "సాధారణంగా నేను వైఫై ఆఫ్ చేసి నెగెటివిటీకి దూరంగా ఉంటాను. కానీ కొన్నిసార్లు ఆ కామెంట్లు నా కంట పడుతుంటాయి. ఇండియాలో ఆడుతున్నప్పుడు ఇలాంటి కామెంట్లు ఆటగాళ్లపై ప్రభావం చూపుతాయి. మేం రోబోలం కాదు, మాకు భావోద్వేగాలు ఉంటాయి. గతంలో విమర్శలు నన్ను కూడా బాధించాయి. అయితే అనుభవంతో వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాను.

# కొచ్చి వేదికగా అక్టోబర్‌లో మెగా ఆక్షన్ నిర్వహణ

### డబ్ల్యూపీఎల్ 2027 తేదీలు ఖరారు



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఐదో సీజన్ నిర్వహణకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. డబ్ల్యూపీఎల్ 2027 ఎడిషన్ మ్యాచ్‌లను 2027 జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలాన్ని ఈ ఏడాది అక్టోబర్ 28న కేరళలోని కొచ్చి నగరంలో జరుపుతారు. అయితే ఈ టోర్నీ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే వేదికల వివరాలను మాత్రం బీసీసీఐ ప్రస్తుతానికి వెల్లడించలేదు. మహిళల క్రికెట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్‌గా అవతరించిన డబ్ల్యూపీఎల్, సరికొత్త ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తోందని బోర్డు తన అధికారిక ప్రకటనలో తెలిపింది.ద

ఇండియా అంతర్జాతీయ స్టార్లతో పాటు వర్ధమాన క్రీడాకారిణులు తమ సత్తా చాటేందుకు ఈ లీగ్ గొప్ప వేదికగా నిలిచింది.రాబోయే సీజన్ కోసం ఐదు ఫ్రాంచైజీలు తమ జట్లను సిద్ధం చేసుకోవడంపై కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న జట్ల నుంచి ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి బీసీసీఐ సెప్టెంబర్ 28ని ఆఖరి గడువుగా నిర్ణయించింది. ఈ గడువు లోగా ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుందని తెలుస్తోంది. రాబోయే సీజన్‌కు సరిపడే అత్యుత్తమ కాంబినేషన్‌లను ఎంపిక చేసుకోవడానికి జట్లకు ఇది మంచి అవకాశం. 2026 ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంచలన ఆటతీరుతో రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన సారథ్యంలో బరిలోకి దిగిన ఆర్సీబీ, అద్భుత ప్రదర్శనతో టైటిల్ నిలబెట్టుకుంది. ఆ సీజన్ మ్యాచ్‌లను నవీ ముంబై, బరోడాలలో విజయవంతంగా నిర్వహించారు. ఇప్పుడు జరగబోయే ఐదో సీజన్‌లోనూ విజేతగా నిలిచి హ్యాట్రిక్ సాధించాలని ఆర్సీబీ బృందం కృతనిశ్చయంతో ఉంది.

ఇందుకు తగిన కసరత్తు ముమ్మరం చేస్తోంది ఆ టీమ్ మేనేజ్మెంట్. 2023లో ఆరంభమైన డబ్ల్యూపీఎల్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెరో రెండుసార్లు ఛాంపియన్లుగా నిలిచాయి. కొచ్చిలో జరిగే వేలం తర్వాత ఐదు ఫ్రాంచైజీలు కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనున్నాయని తెలుస్తోంది. ఇక మిగతా జట్లు కూడా విజేతగా నిలిచేందుకు వ్యూహాలు పన్నుతున్నాయి.

# భారత్‌లోనే జరగనున్న ఐపీఎల్ 2027 వేలం

గత కొన్ని ఏళ్లుగా విదేశాల్లో ఐపీఎల్ వేలాన్ని నిర్వహించే ట్రెండ్‌కు బీసీసీఐ బ్రేక్ వేసింది. మంగళవారం జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కీలక సమావేశంలో 2027 ఐపీఎల్ మినీ వేలాన్ని మన భారతదేశంలోనే నిర్వహించాలని నిర్ణయించారు! 2023లో కొచ్చిలో జరిగిన వేలం తర్వాత దుబాయ్, జెడ్డా, అబుదాబి వంటి విదేశీ నగరాల్లో వేలాలు జరిగాయి. అయితే, 2028లో నిర్వహించే మెగా వేలాన్ని మళ్లీ విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఈసారి మినీ వేలాన్ని మాత్రం స్వదేశంలోనే నిర్వహించనున్నారు. మినీ వేలం కోసం తమ యాజమాన్యం, విశ్లేషకుల బృందాలను విదేశాలకు తీసుకెళ్లడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫ్రాంచైజీలు బీసీసీఐకి విన్నవించాయి. గతేడాది అబుదాబి వేలం సందర్భంగానే టీమ్స్ ఈ అభ్యంతరాలను బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లాయి.



ఫ్రాంచైజీల అభిప్రాయాలకు గౌరవమిస్తూ, వేలాన్ని భారతదేశంలోని ఏదో ఒక నగరంలో నిర్వహించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది.అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలం భారతదేశంలో వివాహాల సీజన్ కావడంతో, వేలం వేదిక ఎంపిక కాస్త సవాలుగా మారింది. వేలం నిర్వహణతో పాటు 10 ఫ్రాంచైజీల బృందాలు, బీసీసీఐ అధికారుల వసతి కోసం కనీసం 100కి పైగా 5-స్టార్ హోటల్ గదులు రెండు రోజుల పాటు అవసరం అవుతాయి. హోటల్ గదుల లభ్యతను బట్టి ఏ భారతీయ నగరంలో వేలం నిర్వహించాలనేది త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. మరోవైపు ఐపీఎల్‌లో ఎంతో వివాదాస్పదమైన 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమంపై బీసీసీఐ ఇంకా ఏటూ తేల్చలేదు. ఈ రూల్‌ను కొనసాగించాలా వద్దా అనే దానిపై ఫ్రాంచైజీలలో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. జట్టు నిర్మాణాన్ని ఈ నియమాన్ని బట్టే రూపొందించుకున్నామని, కాబట్టి దీనిపై హడావుడిగా కాకుండా వచ్చే ఏడాది నిర్ణయం తీసుకోవాలని కొన్ని జట్లు కోరుతున్నాయి. దీనిపై స్పష్టత కోసం మరో నెల రోజుల్లో ప్రత్యేకంగా గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కానుంది.

# ఆసియా గేమ్స్?లో టీమ్ఇండియాకు విప్రజ్ నిగమ్? ఎంపిక



ఒక ఆటగాడి గాయం కారణంగా ఇంకో ఆటగాడికి జట్టులో చోటు దక్కడం ఏ ఆటలోనైనా మామూలుగా జరిగేదే. తాజాగా టీమ్ఇండియా జాతీయ జట్టులోనూ అదే జరిగింది. అయితే ఈసారి జట్టులో చోటు దక్కించుకోనున్న ప్లేయర్?కు మాత్రం ఇది అరంగేట్రం కానుండడం విశేషం. గతేడాది ఐపీఎల్?లో టోర్నమెంట్?లో రాణించిన 22ఏళ్ల దిల్లీ క్యాపిటల్స్ బౌలర్?కు ఆసియా గేమ్స్?లో ఆడే అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో ఆసియా గేమ్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్ఇండియాకు రీసెంట్?గా ఎదురుదెబ్బ తగిలింది. దిల్లీ వేదికగా ఇటీవల అఫ్గానిస్థాన్?తో జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 'సైడ్ స్ట్రెయిన్' (పక్కటెముకల వద్ద కండరాల గాయం)కు గురయ్యాడు. దీంతో అతడు ఈ సిరీస్?లో మిగిలిన మ్యాచ్?లకు దూరమయ్యాడు. అయితే ఈ సిరీస్?తోపాటు వరుణ్ ఆసియా గేమ్స్? నుంచి కూడా దూరమయ్యాడు. దీంతో సెలక్టర్లు అతడి రిప్లేస్?మెంట్?గా ఐపీఎల్ స్టార్, స్పిన్ ఆల్?రౌండర్ విప్రజ్ నిగమ్?ను ఎంపిక చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ తమ రిపోర్ట్?లో పేర్కొంది. "గాయం కారణంగా వరుణ్ కొద్దిరోజులు అందుబాటులో ఉండడు. అతడు గాయం నుంచి కోలుకోవాల్సి ఉంది. దీంతో అతడు ఈ పోటీలకు దూరమయ్యాడు. అయితే అతడి రిప్లేస్?మెంట్ కోసం సెలక్టర్ల జాబితాలో విప్రాజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ ఇద్దరి పేర్లు ఉన్నాయి. అయితే లెగ్ స్పిన్నర్? కమ్ ఆల్?రౌండ్ విప్రజ్? నిగమ్? వైపే సెలక్టర్లు మొగ్గు చూపించారు. రాబోయే ఆసియా గేమ్స్?లో వరుణ్ స్థానాన్ని విప్రజ్ నిగమ్ భర్తీ చేయనున్నాడు" అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు పీటీఐ పేర్కొంది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్?తోపాటు బ్యాటింగ్?లోనూ మెరుపులు మెరిపించగలడు. 2025లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అతడు ఆకట్టుకున్నాడు. ఈ టోర్నీలో తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా ప్రదర్శించాడు. టీ20ల్లో స్ట్రైక్ రేట్ 176గా ఉండడం విశేషం. విప్రాజ్ బంతితో రాణించడమే కాకుండా, లోయార్డర్‌లో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం అతడికి ఉంది. కాగా, అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 35 ఏళ్ల వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. మ్యాచ్ తర్వాత అతను అసౌకర్యంగా ఉన్నట్లు తెలిపాడు. ఆ తర్వాత అతడికి ఎమ్?ఆర్?ఐ స్కాన్ చేయించగా, పక్కటెముకల్లో గాయం ఉన్నట్లు తేలింది. దీంతో అతడిని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు పంపించారు. అక్కడ కొన్ని రోజులు రిహబిలిటేషన్ చేయనున్నాడు. ఇటీవలే హ్యామ్‌స్ట్రింగ్ సమస్య నుంచి కోలుకుని జాతీయ జట్టులోకి తిరిగి వచ్చిన వరుణ్ మళ్లీ తొలి మ్యాచ్?లోనే గాయపడడం అతడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. కాగా, కుల్దీప్?ను కాదని విప్రజ్??ను ఎంపిక చేయడంపై ఓ కారణం ఉంది. ఈనెలలో ఆఖరి వారంలో భారత్ జట్టు వెస్టిండీస్?తో వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది. ఇందులో కుల్దీప్ బరిలో దిగనున్నాడు.



అందుకే విప్రజ్?ను ఆసియా గేమ్స్?కు పంపించారు.జపాన్‌లోని ఐచి- నగోయాలో సెప్టెంబర్ 19 నుంచి ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న మొదలవుతాయి. అయితే భారత జట్టు నేరుగా క్వార్టర్-ఫైనల్ దశ నుంచే తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది.

## సంపాదకీయం

# ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా--ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, "వసుధైవ కుటుంబకం" భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా "ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా" అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్మొట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. "అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం" అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హర్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీలకు సిద్ధం కావాలి

## -సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపు




ఏలూరు, సెప్టెంబర్ 16 రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు వివిధ స్థాయిల్లో పోటీలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం రామవరం మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెట్టా ప్రసాద్ అధ్యక్షతన స్ఫూర్తి భవనంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పి నేటికీ అమలుకు నోచుకోలేదని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకి ఏడాదికి నాలుగు లక్షల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన విధంగా గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 8 లక్షల మందికి ఉపాధి కల్పించవలసి ఉన్నప్పటికీ నిరుద్యోగ యువతకి ఎవరికీ ఉపాధి కల్పించలేదని వనజ తెలియజేశారు. ఉపాధి కల్పించలేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ హామీ ఏమైందని వనజ ప్రభుత్వాన్ని విమర్శించారు.18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున సహాయం అందిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలైనవని ఆమె పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు సంబంధించిన 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తానని చెప్పిన హామీలో ఒక్క ఎస్టీలకు మాత్రమే అమలు చేస్తూ మిగిలిన వారిని ప్రభుత్వం మోసం చేసిందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం వలన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినట్లు ప్రజలకు తెలియ జేయాలని సిపిఐ కార్యకర్తలకు ఆమె సూచించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య గత సమావేశం నుండి నేటి సమావేశం వరకు జిల్లాలో పార్టీ నిర్వహించిన మరియు ప్రజా సంఘాలు నిర్వహించిన ముఖ్య కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య, ఉప్పులూరి హేమ శంకర్, నిమ్మగడ్డ నరసింహా, బాడిస రాము, కొన్నె లక్ష్మయ్య, రెడ్డి శ్రీనివాస్ డాంగే, తొర్లపాటి బాబు, వర్క శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పంటలతో రైతులకు శాశ్వత ఆర్థిక భరోసా

## ఘనంగా 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్'

ఏలూరు, సెప్టెంబరు 16 ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధ్యర్యంలో ఘనంగా 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్' కార్యక్రమం జరిగింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్, సబ్సిడీపై అందిస్తున్న ఆధునిక యంత్రాలు స్టాల్స్ ను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ లో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ రైతులకు జ్ఞాపికలు, శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు దీర్ఘకాలికంగా స్థిరమైన, అధిక నిఖర ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరియు దిగుబడిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, మంచి శుభ పరిణామం అన్నారు. జిల్లాలో 52 వేలు మంది రైతులు 1 లక్షా 60 వేలు ఎకరాలు, నూజివీడు నియోజకవర్గంలో 8 వేలు మంది రైతులు 22,965 ఎకరాలు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారని, మరింత పెంచవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 1 ఒక హెక్టారుకు నాలుగు ఏళ్లలో రూ 71 వేలు కూటమి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నామని, జిల్లాలో 7 లక్షలు ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్రోత్సాహానికి, ఉద్యాన శాఖ, ఆయిల్ పామ్ కంపెనీలు ఏపి ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ అగ్రోవిట్, నవభారత్, పతాంజలి కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు.

జిల్లాలో గడిచిన రెండు సంవత్సరాలలో 22,227 మంది రైతులకు 53,600 ఎకరాల్లో విస్తరించి రూ 34.24 కోట్ల రాయితీని మంజూరు చేశామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు అవసరమైన రాయితీలు, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహకారాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి వాణిజ్య పంటలు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ గెలలు కొనుగోలుకు పటిష్టమైన యంత్రాంగం ఉందని, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. మొక్కలు నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. ఈ లోపు అంతర్ పంటలు వేసుకోవచ్చునని, వీటికి కూడా



సబ్సిడీలు ఉన్నాయని రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న
, జిల్లా ఉద్యావన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్.కె.హాబీభ్ భాషా, ఆయిల్ పామ్ శాస్త్రవేత్త డా.కె.రామ చంద్రుడు, రైతు నాయకులు, రైతులు, కౌలు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ లావాదేవీలు కస్టమర్లకు ఉచితమే..

## కొత్త ఎండీఆర్ విధానంపై ఫోన్‌పే సీఈఓ క్లారిటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16

యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా కొనసాగించేందుకు కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానం అవసరమని చెప్పారు. ఈ విధానం వల్ల కస్టమర్లపై అదనపు భారం పడదన్నారు. ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమీర్ నిగమ్ ఈ వివరాలు వెల్లడించారు. వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే చెల్లింపులతో పాటు వ్యక్తి నుంచి వ్యాపారికి చేసే చెల్లింపులు కూడా వినియోగదారులకు ఉచితంగానే ఉంటాయని చెప్పారు. ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు ఆ మొత్తాన్ని కస్టమర్లపై వేయడానికి అనుమతి ఉండదన్నారు. వార్షిక టర్నోవర్ రూ.లక్ష కంటే తక్కువగా ఉన్న చిన్న వ్యాపారులు ఎండీఆర్ పరిధిలోకి రారని నిగమ్ తెలిపారు. పెద్ద దుకాణాల్లో జరిగే లావాదేవీల్లో 96 శాతం రూ.2 వేల కంటే తక్కువ మొత్తానివేనని చెప్పారు. వీటిపై ఎలాంటి ఛార్జీ ఉండదన్నారు. రూ.2 వేలకుపైగా జరిగే లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్‌ను వ్యాపారులే చెల్లిస్తారని వివరించారు. ఈ ఎండీఆర్ ద్వారా వచ్చే ఆదాయాన్ని యూపీఐ



వ్యవస్థలో పెట్టుబడులకు ఉపయోగించవచ్చని నిగమ్ తెలిపారు. యూపీఐ మౌలిక సదుపాయాలను కొనసాగించేందుకే పరిశ్రమకు ఏటా కనీసం రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్ల వరకు ఖర్చవుతోందన్నారు. కేవైసీ, సైబర్ భద్రత, మోసాల నివారణ, చార్జ్‌బ్యాక్‌లు, మూలధన వ్యయం వంటి వాటికీ భారీగా ఖర్చవుతుందని చెప్పారు. యూపీఐ కొత్త ఆదాయ విధానం వల్ల ఫిన్‌టెక్ సంస్థలు మార్కెటింగ్, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధిపై మరింత పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుందని నిగమ్ పేర్కొన్నారు. 2020 నాటికి యూపీఐ వినియోగదారులు దాదాపు 20 కోట్ల మంది ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 50-55 కోట్లకు చేరిందని తెలిపారు.

## చంద్రబాబు మళ్లీ అవే

# హామీలు ఇస్తున్నారు

అమరావతి, సెప్టెంబర్ 16

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలపై బూటకపు ప్రచారం చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం, జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఇప్పుడు ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించి మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ అవే హామీలను వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బలహీన వర్గాలకు,చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేసిన తేదీ నుంచి కాకుండా, బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.



# ఎగుమతుల్లో 26 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: భారత ఎగుమతుల్లో జోరు కొనసాగుతోంది. ఈ ఆగస్టులో వస్తు ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 26.12 శాతం వృద్ధితో 4,381 కోట్ల డాలర్ల (సుమారు రూ.4.20 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి. 2022 జూన్ తర్వాత అత్యధిక వృద్ధి ఇది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో పెరుగుదల ఇందుకు దోహదపడింది. ఇదే నెలలో దిగుమతులు దాదాపు 14.1 శాతం పెరిగి 7,076 కోట్ల డాలర్ల (రూ.6.78 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి. వాణిజ్య లోటు ఐదు నెలల కనిష్ఠ స్థాయి 2,686 కోట్ల డాలర్లకు తగ్గింది. బంగారం దిగుమతుల్లో తగ్గుదల ఇందుకు కారణమని మంగళవారం ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏప్రిల్–ఆగస్టు కాలానికి ఎగుమతులు 17.85 శాతం పెరిగి 21,591 కోట్ల డాలర్లకు.. దిగుమతులు 18.21 శాతం పెరిగి 36,300 కోట్ల డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటు 14,709 కోట్ల డాలర్లకు పెరిగింది.

**57.7 శాతం తగ్గిన బంగారం దిగుమతులు**

బంగారం దిగుమతులు ఆగస్టులో 230 కోట్ల డాలర్లకు తగ్గాయి. గత ఏడాది ఇదే నెలలో నమోదైన దిగుమతులతో (540 కోట్ల డాలర్లు) పోల్చితే 57.7 శాతం తక్కువ. బంగారం భగ్గుమంటున్న నేపథ్యంలో దిగుమతులు తగ్గడాన్ని బట్టి చూస్తే, అధిక ధర భారత్‌లో బంగారంపై ఆసక్తి తగ్గుదలకు కారణమవుతోందా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# యూపీఐ చెల్లింపులపై చార్జీలు..

## ఎవరిపై భారం పడనుంది? పూర్తి వివరాలివే..




దేశవ్యాప్తంగా యూపీఐ చెల్లింపులపై చార్జీలు వసూలు చేయనున్న నేపథ్యంలో చాలా మంది యూపీఐ వినియోగదారుల్లో చార్జీలపై కొంత ఆందోళన నెలకొంది. కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక ప్రకారం పర్సన్ టు పర్సన్ మధ్య జరిగే లావాదేవీలపై ఎలాంటి చార్జీలు ఉండవు. సాధారణంగా వినియోగదారుడు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొంది. వ్యాపారి అయితేనే, రూ.2 వేలకుపైగా చేసిన లావాదేవీలపై 0.4 శాతం నామమాత్రపు చార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అంటే వ్యాపారి రూ.2 వేలు పొందితే, అతను 0.4 శాతం చార్జీ చెల్లించాలి. ఇది కూడా గరిష్టంగా రూ.300. మీరు మీ స్నేహితుడికిగానీ లేదా ఏదైనా వ్యక్తికి డబ్బు పంపితే, చార్జీ ఉండదు.

**సుడాన్‌లో ఘోర ప్రమాదం.. బంగారు గని కూలి 60 మంది మృతి**

అంటే మీరు సాధారణ వినియోగదారుడు అయితే, చార్జీల భారం ఉండదు. ఉదాహరణకు ఏదైనా దుకాణంలో సరుకులు కొన్నా, ఇంధనం నింపించినా యూపీఐ చార్జీలు ఉండవు, ఎలాంటి అదనపు చార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదు. బిల్లు రూ.2 వేలు దాటినా.. మర్చంటే చెల్లించాలి. ఇక రైల్వే టికెట్ బుకింగ్, ఫ్యుయెల్ పేమెంట్ వంటి లావాదేవీలు రూ.2 వేలు దాటితే వాటిపై చార్జీని రూ.5గా నిర్ధారించారు. ఇక్కడ కూడా వినియోగదారుడు చార్జీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. వ్యాపారియే చెల్లించాలి. వినియోగదారుడి నుంచి అతను చార్జీ వసూలు చేయకూడదు. ఈ చార్జీలు వచ్చే నెల 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆ చార్జీలు బ్యాంకులు, యాప్ ప్రొవైడర్లకు వెళ్తాయని కేంద్రం తెలిపింది.

**వ్యక్తుల మధ్య లావాదేవీలు పూర్తిగా ఫ్రీ**

పర్సన్ టు పర్సన్ మధ్య లావాదేవీల విలువ ఎంత జరిగినా పూర్తిగా ఉచితమని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. మీరు మీ ఫ్రెండ్ లేదా మరేదైనా వ్యక్తికి ఎంత డబ్బు పంపినా ఎలాంటి చార్జీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. అలాగే, వ్యాపారులకు కస్టమర్ రూ.2 వేల వరకు చెల్లించినా కస్టమర్‌పై చార్జీ పడదు. అంటే ఏదైనా గ్రాసరీ షాప్‌లో మీ బిల్లు రూ.1000 అయితే, చార్జీ ఉండదు. అలాంటి లావాదేవీలకు వినియోగదారులు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టత ఇచ్చారు. ఇక చిన్న మొత్తాల్లో లావాదేవీలు చేసే చిన్న వ్యాపారులు, లోకల్ షాపులు, వీధి వ్యాపారులు కూడా నెలకు రూ.1 లక్ష దాకా లావాదేవీలు జరిపితే ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఎక్కడ చార్జీలు వేస్తారంటే..

ఏదైనా ఔట్‌లెట్‌లో రూ.2 వేలకుపైగా మర్చంట్ ట్రాన్సాక్షన్లు జరిపితే చార్జీ పడుతుంది. ఇక్కడ కూడా వినియోగదారుడు కాకుండా వ్యాపారియే చార్జీ చెల్లించాలి. కనీసం 0.4 శాతం, గరిష్టంగా రూ.300 చార్జీలు ఉంటాయి. ఆ చార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగదారుడిపై వ్యాపారి వేయకూడదు.

# కండరాలను పెంచుకోవాలనుకునే వారు వ్యాయామాలను ఇలా చేయాలి..

కండరాలను పెంచుకోవాలనుకునేవారు వ్యాయామశాలలో ఎక్కువ సమయం గడపకుండానే తమ శిక్షణను మరింత ప్రభావవంతంగా మార్చుకోవడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను ఉపయోగిస్తుంటారు. వాటిలో డ్రాప్ సెట్స్, సూపర్ సెట్స్ ప్రముఖమైనవి. రెండూ శక్తి పెంపు వ్యాయామాల్లో విస్తృతంగా ఉపయోగించే పద్ధతులే అయినప్పటికీ, వాటి విధానం మాత్రం భిన్నంగా ఉంటుంది. డ్రాప్ సెట్‌లో బరువును తగ్గిస్తూ అదే వ్యాయామాన్ని కొనసాగిస్తారు. సూపర్ సెట్‌లో మాత్రం తక్కువ విరామంతో వరుసగా రెండు వ్యాయామాలు చేస్తారు. అయితే కండరాల పెరుగుదల ప్రధాన లక్ష్యంగా ఉన్నప్పుడు ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలి అనే సందేహం చాలామందికి ఉంటుంది. డ్రాప్ సెట్‌లో ఒక వ్యాయామాన్ని కండరాలు పూర్తిగా అలసిపోయే స్థాయికి లేదా ఆ స్థాయికి దగ్గరగా చేసే వరకు కొనసాగిస్తారు. ఆ తర్వాత వెంటనే బరువును తగ్గించి మరికొన్ని పునరావృతాలు చేస్తారు. ఉదాహరణకు, ఎక్కువ బరువుతో 10 సార్లు చేతి కండరాల వ్యాయామం చేసిన తర్వాత సరైన భంగిమను కొనసాగించడం కష్టంగా మారితే బరువును తగ్గించి మరికొన్ని సార్లు చేస్తారు. కొందరు బరువును మరోసారి తగ్గించి మళ్లీ పునరావృతాలు చేస్తారు. దీనిని డబుల్ లేదా ట్రిపుల్ డ్రాప్ సెట్ అంటారు. సాధారణంగా వ్యాయామాన్ని ఆపే స్థాయిని దాటి కండరాలకు మరింత పని కల్పించడమే డ్రాప్ సెట్ ప్రధాన ఉద్దేశం

**డ్రాప్ సెట్స్ ఉపయోగం..**

తక్కువ సమయంలో కండరాలకు ఎక్కువ పని కల్పించడంలో డ్రాప్ సెట్స్ ఉపయోగపడతాయి. మొదట ఉపయోగించిన బరువుతో కొనసాగించడం కష్టంగా మారిన తర్వాత తక్కువ బరువుతో వ్యాయామం కొనసాగించడం ద్వారా కండరాలకు శిక్షణను కొనసాగించవచ్చు. దీనివల్ల వ్యాయామం సమయంలో కండరాల్లో తీవ్రమైన మంట లేదా మంటలాంటి అనుభూతి కలిగే అవకాశం ఉంటుంది. అయితే ఆ మంట ఎక్కువగా అనిపించడం మాత్రమే కండరాల పెరుగుదలకు నిదర్శనం అని భావించకూడదు. సూపర్ సెట్‌లో రెండు వ్యాయామాలను వరుసగా, మధ్యలో చాలా తక్కువ విరామంతో లేదా విరామం లేకుండా చేస్తారు. దీనిని వివిధ రకాలుగా చేయవచ్చు. ఉదాహరణకు ఒకే కండర భాగాన్ని లక్ష్యంగా చేసుకుని ముందుగా చేతి కండరాల వ్యాయామం, వెంటనే మరో చేతి కండరాల వ్యాయామం చేయవచ్చు. అలాగే ఒకదానికొకటి వ్యతిరేకంగా పనిచేసే కండర భాగాలను జత చేయవచ్చు. ఉదాహరణకు ముందుగా బైసెప్స్, వెంటనే ట్రైసెప్స్ వ్యాయామం చేయవచ్చు. శరీరంలోని వేర్వేరు భాగాలను లక్ష్యంగా చేసుకునే రెండు



వ్యాయామాలను కూడా జత చేయవచ్చు.ుఅఎవ ం ఝుశ్రీవఅఝతీం

**సూపర్ సెట్స్ ఎందుకు..**

సూపర్ సెట్స్ ప్రధాన ప్రయోజనం సమయాన్ని ఆదా చేయడం. సాధారణంగా ఒక వ్యాయామం చేసిన తర్వాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకునే సమయంలో మరో వ్యాయామం చేయవచ్చు. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యాయామ పరిమాణాన్ని పూర్తి చేయడానికి వీలవుతుంది. డ్రాప్ సెట్స్, సూపర్ సెట్స్ మధ్య ప్రధాన తేడా వ్యాయామ తీవ్రతను పెంచే విధానంలో ఉంటుంది. డ్రాప్ సెట్‌లో కండరాలు అలసిపోయే కొద్దీ బరువును తగ్గిస్తూ అదే వ్యాయామాన్ని కొనసాగిస్తారు. సూపర్ సెట్‌లో మాత్రం తక్కువ విరామంతో ఒక వ్యాయామం నుంచి మరో వ్యాయామానికి మారుతారు.

# క్యాన్సర్‌ను పసిగడుతున్న శునకాలు..

## పరిశోధనల్లో నమోదవుతున్న అత్యంత కచ్చితత్వం..

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స మరింత ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంటుంది. అయితే ఖరీదైన పరీక్షలు, వైద్య సదుపాయాల కొరత కారణంగా అనేక మంది రోగుల్లో వ్యాధి ముదిరిన తర్వాతే క్యాన్సర్ నిర్ధారణ అవుతోంది. ఈ నేపథ్యంలో కుక్కల అద్భుతమైన వాసన గుర్తించే సామర్థ్యాన్ని కృత్రిమ మేధతో అనుసంధానించి క్యాన్సర్‌ను గుర్తించే చవకైన, శరీరంలో ఎలాంటి జోక్యం లేని పరీక్షను అభివృద్ధి చేసేందుకు బెంగళూరుకు చెందిన ఒక సంస్థ ప్రయత్నిస్తోంది. బెంగళూరు శివార్లలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో క్లోయి అనే కుక్కకు మనుషుల శ్వాసలో క్యాన్సర్‌కు సంబంధించిన వాసనలను గుర్తించే శిక్షణ ఇస్తున్నారు. కుక్క శరీరానికి ప్రత్యేకంగా రూపొందించిన త్రీడీ ముద్రిత హెల్మెట్, సెన్సార్లతో కూడిన పరికరాలను అమర్చారు. కుక్క వాసనను గుర్తించే సమయంలో దాని మెదడు కార్యకలాపాలు, శ్వాస, శరీర కదలికలను నమోదు చేసి, వాటిని కృత్రిమ మేధ ద్వారా విశ్లేషించే విధానాన్ని సంస్థ అభివృద్ధి చేస్తోంది.క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి

**వాసన గ్రాహకాలు అధికం..**

కుక్కలకు మనుషులతో పోలిస్తే వాసనలను గుర్తించే సామర్థ్యం ఎంతో ఎక్కువగా ఉంటుంది. కుక్కలు దాదాపు 30 కోట్ల వాసన గ్రాహకాలను కలిగి ఉంటే, మనుషుల్లో వాటి సంఖ్య సుమారు 50 లక్షలుగా ఉంటుంది. వ్యాధుల కారణంగా మన శరీరం నుంచి విడుదలయ్యే కొన్ని రసాయనాల్లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ప్రత్యేకమైన వాసనలు ఏర్పడవని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ ప్రత్యేకమైన వాసనలను కుక్కలు గుర్తించగలవనే ఆలోచనతో క్యాన్సర్ గుర్తింపుపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విధానంలో రోగులు కుక్కలను నేరుగా కలవాల్సిన అవసరం ఉండదు. ముందుగా సుమారు 10 నిమిషాల పాటు పత్తితో తయారు చేసిన మాస్క్‌లోకి శ్వాసను వదలాలి. అనంతరం ఆ మాస్క్‌ను ఒక సంచిలో భద్రపరిచి ప్రయోగశాలకు తరలిస్తారు. అక్కడ శిక్షణ పొందిన కుక్కలు ఆ నమూనాలను పరిశీలిస్తాయి.అధ్యయన మెటీరియల్ పొందండి

**ఎలా చేస్తారు..**



ఒక గంటలో కుక్కలు వేలసార్లు వాసన పీల్చగలవని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఒక్కోసారి వాసన పీల్చినప్పుడు ఒక్కో నమూనాను పరిశీలించే అవకాశం ఉంటుంది. కుక్క స్పందనను మాత్రమే కాకుండా, దాని మెదడు కార్యకలాపాలు, శ్వాస, శరీర భాష వంటి అంశాలను కూడా సెన్సార్ల ద్వారా నమోదు చేసి సమాచారంగా మార్చడం ఈ విధానంలో కీలకమైన అంశం

. కర్ణాటకలోని ఆరు ఆసుపత్రుల్లో 1,500 మందికి పైగా పాల్గొన్న ఓ అధ్యయనాన్ని సంస్థ ఇటీవల నిర్వహించింది. 90 శాతానికి పైగా కచ్చితత్వాన్ని సాధించినట్లు సంస్థ తెలిపింది.

# డిటాక్స్ డ్రింక్స్ నిజంగానే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, శరీరంలోని విషపదార్థాలను తొలగించడం, బరువు తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయనే ప్రచారంతో హెర్బల్ డిటాక్స్ డ్రింక్స్, డిటాక్స్ టీలు, గ్రీన్ జ్యూస్‌లు ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందాయి. అయితే వీటిని తరచూ తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కంటే కొన్ని సందర్భాల్లో హాని కలిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన శరీరంలోనే కాలేయం, మూత్రపిండాలు సహజమైన డిటాక్స్ వ్యవస్థగా పనిచేస్తాయి. కాలేయం రసాయనాలు, మందులు, వ్యర్థ పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుండగా, మూత్రపిండాలు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో రక్తాన్ని వడపోసి వ్యర్థాలను తొలగించడంతోపాటు శరీరంలోని ద్రవాల సమతుల్యతను నియంత్రిస్తాయి. అందువల్ల ప్రత్యేకంగా డిటాక్స్ డ్రింక్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.

**కొంత కాలం వరకు మాత్రమే ప్రభావం..**

కొన్ని హెర్బల్ డిటాక్స్ పానీయాల్లో డాండెలియన్, జునిపర్, హార్స్‌టెయిల్ వంటి సహజ మూత్రవిసర్జక పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరం నుంచి నీటిని వేగంగా బయటకు పంపుతాయి. దీంతో కొంతకాలం బరువు తగ్గినట్లు కనిపించినా అది కొవ్వు తగ్గడం కాదని శరీరంలోని నీరు తగ్గడం మాత్రమే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అధికంగా నీరు కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి రక్త పరిమాణం తగ్గుతుంది. ఇది మూత్రపిండాల పనితీరుపై ఒత్తిడిని పెంచుతుంది. అలాగే కొన్ని గ్రీన్



జ్యూస్‌లు, సాంద్రీకృత మొక్కల సారాల్లో ఆక్సలేట్లు అధికంగా ఉంటాయి. ఇవి కాల్షియంతో కలిసి మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచడంతోపాటు కొన్ని సందర్భాల్లో మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

**ఖనిజాలు తగ్గే అవకాశం..**

డిటాక్స్ టీలలో ఉండే సెన్నా, కాస్కారా వంటి సహజ విరేచన పదార్థాలను ఎక్కువకాలం తీసుకోవడం వల్ల విరేచనాలు, జీర్ణ సమస్యలు ఏర్పడి శరీరంలోని పొటాషియం, సోడియం వంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గిపోతాయి. ఎలక్ట్రోలైట్ల సమతుల్యత మూత్రపిండాల సాధారణ పనితీరుకు ఎంతో అవసరం. మరోవైపు, సరైన నియంత్రణ లేని కొన్ని హెర్బల్ ఉత్పత్తుల్లో వాటి పదార్థాల పూర్తి వివరాలు స్పష్టంగా ఉండవు. లికోరైస్ రూట్ వంటి కొన్ని మూలికలు రక్తపోటును పెంచి మూత్రపిండాల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ మందులు వాడేవారు, వృద్ధులు ఇటువంటి ఉత్పత్తులతో మరింత జాగ్రత్తగా ఉండాలి.

**డిటాక్స్ డ్రింక్స్ అవసరమా..**

మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేకమైన డిటాక్స్ పానీయాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. రోజంతా తగినంత నీరు తాగడం, ఉప్పు తీసుకునే పరిమాణాన్ని నియంత్రించడం, సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం వంటి సాధారణ అలవాట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇబుప్రోఫెన్ వంటి నొప్పి నివారణ మందులను వైద్యుల సూచన లేకుండా తరచూ ఉపయోగించకుండా జాగ్రత్తపడాలి. అధిక శక్తి కలిగిన హెర్బల్ సప్లిమెంట్లు లేదా డిటాక్స్ ఉత్పత్తులను ఉపయోగించే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది. శరీరంలోని సహజమైన డిటాక్స్ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడమే మూత్రపిండాల సంరక్షణకు ముఖ్యమైన మార్గమని వారు సూచిస్తున్నారు.

# అనంత్ నాగ్‌కు ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

## ఈ నెల 22న రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానం

ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌ను సినీ రంగంలో అత్యున్నత ప్రతిష్టాత్మక పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. 2024 సంవత్సరానికి ఆయనకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారతీయ సినిమాకు అనంత్ నాగ్ అందించిన సేవలు, విశిష్టమైన సినీ ప్రస్థానానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించినట్లు కేంద్రం తెలిపింది. గుజరాత్‌లోని కేవడియాలో ఈ నెల 22న జరగనున్న 72వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రధానోత్సవంలో అనంత్ నాగ్‌కు... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారం అందజేయనున్నారు. కన్నడతో పాటు పలు భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు అనంత్ నాగ్. ఆయనకు అత్యున్నత పురస్కారం దక్కడం పట్ల కన్నడ ఇండస్ట్రీతో పాటు సినీ అభిమానులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.నటుడు అనంత్ నాగ్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారంతో సత్కరించబడిన ప్రఖ్యాత నటుడు అనంత్ నాగ్ గారికి అభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా, ఆయన సహజ నటన, అద్భుతమైన బహుముఖ ప్రజ్ఞ, అసాధారణమైన కళా నైపుణ్యం భారతీయ సినిమాపై, ముఖ్యంగా కన్నడ చిత్ర పరిశ్రమపై చెరగని ముద్ర వేశాయి. ఆయన పోషించిన ప్రతి పాత్రలోనూ సాటిలేని నటనను, జీవాన్ని నింపారు. ఒక గొప్ప కళాకారుడికి ఇది నిజంగా దక్కిన





అర్హమైన గౌరవం.' అంటూ పోస్ట్ చేశారు. దాదాపు 5 దశాబ్దాల సినీ ప్రయాణంలో అనంత్ నాగ్... కన్నడతో పాటు తెలుగు, హిందీ, మరాఠీ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు. తన నటనతో ఎంతో మంది ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. థియేటర్ నటుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన... 1973లో కన్నడ మూవీ 'సంకల్ప'తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మంథన్, కొండుర, కల్‌యుగ్ తదితర చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.ఆర్కే నారాయణన్ కథల ఆధారంగా తెరకెక్కించిన ఫేమస్ టీవీ సీరియల్ 'మాల్గుడి డేస్'లో అనంత్ నాగ్ మిఠాయి వాలా పాత్రతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. అలాగే, రాజ కుమార, గాలిపట 2, కేజీఎఫ్, కన్నేశ్వర రామ వంటి మూవీస్ మరింత పేరు తీసుకొచ్చాయి. తెలుగులో భీష్మ, బాలు, అనుగ్రహం, శంఖారావం వంటి చిత్రాల్లో నటించారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 2025లో 'పద్మ భూషణ్'తో గౌరవించింది. ఇప్పుడు అత్యున్నత దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందించనుంది.




## వేగం పెంచిన 'ధర్మన్'

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'ధర్మన్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మూడో షెడ్యూల్ బుధవారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు అశ్వత్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ సెట్స్ నుంచి ఒక ఆసక్తికరమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియో క్లిప్‌ను ఆయన పంచుకున్నారు. ఈ వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్, నటి రాశి ఖన్నాతో ముచ్చటిస్తూ కనిపించారు. "ధర్మన్ మూడో షెడ్యూల్ కోసం మళ్లీ తలైవర్‌తో కలిశాను" అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవలే సెప్టెంబర్ 4న ఈ చిత్ర రెండో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్ర నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్.. రజనీకాంత్ ఒక సీనియర్ మెడికల్ ఫ్యాకల్టీగా జూనియర్ డాక్టర్లకు పాఠాలు చెబుతున్న సన్నివేశాలతో కూడిన వీడియోను విడుదల చేసింది. ఈ లుక్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ చిత్రాన్ని లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. కమల్ నిర్మాణంలో రజనీ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ధర్మమే వెల్లుమ్' (ధర్మమే గెలుస్తుంది) అనే ట్యాగ్‌లైన్‌తో కమల్ హాసన్ స్వయంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక వైద్యుడి పాత్రలో నటిస్తూనే, సమాజంలోని నేరస్థులను శిక్షించే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం పట్టుకుని, ఒక రౌడీ మృతదేహంపై కాలు వేసి ఉన్న రజనీకాంత్ లుక్ సినిమాపై ఉత్కంఠను మరింత పెంచింది. సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.

## 'ది ప్యారడైజ్'కు సెన్సార్ పూర్తి..



నేచురల్ స్టార్ నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ సినిమా మొత్తం 2 గంటల 49 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి నాని మాట్లాడుతూ, తన 18 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇంతగా శ్రమించిన సినిమా మరొకటి లేదని అన్నారు. "శారీరకంగా, మానసికంగా 'ది ప్యారడైజ్' నన్ను బాగా అలసిపోయేలా చేసింది. ఇంత కష్టపడి నేను మరో సినిమాకు పనిచేయలేదు" అని ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. "సినిమాలో నీటి అడుగున సన్నివేశాలు ఉన్నాయని, వెయ్యి మందితో ఫైట్ ఉంటుందని వార్తలు వస్తున్నాయి. వాటిలో నిజం లేదు. ఇది ఒక వాస్తవిక కథ. యాక్షన్ సన్నివేశాలు చాలా ఉన్నాయి. హింసలో కూడా ఓ భావోద్వేగం ప్రేక్షకులకు కనపడుతుంది" అని వివరించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, "సినిమా కాస్త ఆలస్యమైనా, విడుదలైన ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇది ఒక విప్లవాత్మక, భావోద్వేగభరితమైన చిత్రం. తల్లీకొడుకుల కథతో పాటు, అణచివేతకు గురైన ఒక సమాజం కథ ఇది" అని అన్నారు.

కాళోజీ మాటలను గుర్తుచేస్తూ, ""పుట్టుక మనది, చావు మనది, కానీ మన బతుకంతా దేశానిది' అనే వాక్యం ఈ కథకు స్ఫూర్తి. దేశం కోసం పోరాడిన ప్రజలకు, అదే దేశంలో చోటు లేనప్పుడు ఏం చేయాలో తెలియక తిరగబడటమే 'ది ప్యారడైజ్' కథ" అని తెలిపారు. అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కానుంది.

## ఓటీటీలోనూ సత్తా చాటుతోన్న విశ్వనాథ్ అండ్ సన్స్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, మమితా బైజు జంటగా నటించిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ డ్రామా థియేటర్లలో భారీ విజయం సాధించింది. అనంతరం సెప్టెంబర్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీ థియేటర్ రన్‌లోనే కాదు.. ఓటీటీలోనూ తన సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యంగా దళపతి విజయ్, ప్రభాస్ సినిమాల వ్యూస్‌ను అధిగమిస్తూ సూర్య మూవీ సరికొత్త రికార్డు సృష్టించింది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' తొలి వారంలోనే రికార్డు స్థాయి వ్యూస్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ఈ సినిమా తొలి వారం (సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు)లోనే 5.5 మిలియన్ వ్యూస్ సాధించింది. మొత్తం 14.6 మిలియన్ వ్యూయింగ్ అవర్స్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్ నాన్-ఇంగ్లిష్ మూవీస్ ట్రెండింగ్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈ రికార్డు బట్టి చూస్తే ఈ సినిమాకు ఇండియాలోనే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ప్రస్తుతం ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. 5.5 మిలియన్ వ్యూస్‌తో 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. 2026లో థియేటర్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో టాప్ లో నిలిచింది. అంతకుముందు విజయ్ మూవీ బ్లాస్ 4.4 మిలియన్ వ్యూస్‌తో టాప్ ఉండగా.. సూర్య సినిమా ఆ రికార్డును బ్రేక్ చేసింది. కరా 3.8 మిలియన్, జననాయగన్ 3.6 మిలియన్, ప్రభాస్ 'రాజాసాబ్ 3.4 మిలియన్ వ్యూస్‌తో తదుపరి స్థానాల్లో నిలిచాయి. ఇదే సమయంలో మరో రికార్డు నమోదైంది. నెట్‌ఫ్లిక్స్‌లో థియేట్రికల్ రిలీజ్ తర్వాత స్ట్రీమింగ్‌కు వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఆల్‌టైమ్ ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది.

## మైథలాజికల్ మూవీలో తమన్నా..




స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా (హీరో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ది వాన్'. మిస్టరీ, హారర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ మరియు టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, అరుణాభ్ కుమార్, మరియు నీరజ్ కొఠారి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.